News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :83 | ఖమ్మం | శనివారం, మే 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## మళ్లీ డ్రోన్ దాడులకు
# తెగబడ్డ పాక్..

26 ప్రాంతాల్లో డ్రోన్ దాడుల్ని తిప్పికొట్టిన భారత్

ఎవరూ బయటకు రావొద్దని ఒమర్ అబ్దుల్లా విజ్ఞప్తి

దిల్లీలో శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, త్రిదళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠీ, వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్‌లతో సమావేశమైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- విమానాశ్రయాలు, సైనిక కేంద్రాలపై ప్రయోగించినవి నిర్వీర్యం
- శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్, అవంతీపొరా ఎయిర్‌బేస్ సురక్షితం
- మూడోరోజూ దద్దరిల్లిన సరిహద్దు
- పంజాబ్, కశ్మీర్‌లలోని నగరాల్లో బ్లాకౌట్
- చొరబాట్లకు యత్నించిన ఏడుగురు ఉగ్రవాదుల హతం
- ప్రాదేశిక సైన్యం సేవల వినియోగానికి అనుమతి
- త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ
- భద్రతపై అమిత్ షా, రాజ్‌నాథ్ సమీక్షలు
- సరిహద్దు గ్రామాల జనం ఇళ్లలోనే ఉండాలని ఆదేశాలు
- పాక్ మనపైకి పంపిన 300-400 డ్రోన్లు తుర్కియే దేశానివే
- పౌర విమానాలే రక్షణ కవచంగా పాక్ దుశ్చర్యలు

వివరాలు 2లో..

## ఉద్రిక్త పరిస్థితులు.. బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలి



భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో.. బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. వినియోగదారులు, వ్యాపారాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది కలగకుండా చూడాలని, అంతరాయం లేని సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకులు, ఆర్బీఐ, ఎన్‌పీసీఐ, బీమా సంస్థల ఉన్నతాధికారులతో

వివరాలు 2లో..

## అగ్నివీరుడా వందనం..

- యుద్ధ క్షేత్రంలో నేలరాలిన తెలుగుబిడ్డ
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌పై పోరాటం
- జమ్మూ కశ్మీర్‌లో అమరుడైన మురళీనాయక్
- శ్రీసత్యసాయి జిల్లా కళ్లితండాలో విషాదం

అగ్నివీర్: మురళీనాయక్
స్వగ్రామం: కళ్లితండా, గోరంట్ల మండలం, శ్రీసత్యసాయి జిల్లా
సైన్యంలో చేరింది: 2022 డిసెంబరు 29
పనిచేస్తున్న యూనిట్: 851 లైట్ రెజిమెంట్
తల్లిదండ్రులు: శ్రీరాంనాయక్, జ్యోతిబాయి
వృత్తి: దినసరి కూలీలు.

'ఆపరేషన్ సిందూర్'లో తెలుగుబిడ్డ వీరమరణం పొందారు. సరిహద్దుల్లో దేశమాత కోసం పోరాడుతూ నేలకొరిగాడు. మారుమూల తండాలో నిరుపేద కుటుంబంలో జన్మించిన మురళీనాయక్ (25)కు చిన్నతనం నుంచి సైన్యంలో చేరాలని కోరిక. అదే మక్కువతో కష్టపడి ఆర్మీలో చేరారు. కొద్దిరోజులుగా

వివరాలు 2లో..



## ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నా..

### భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ CM రేవంత్ కీలక పిలుపు

భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ తెలంగాణ CM రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా స్ఫూర్తిదాయక చర్యకు శ్రీకారం చుట్టారు. భారత సాయుధ బలగాలకు సహకారంగా

వివరాలు 2లో..




## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోగా ప్రెస్? అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇవాళ నాంపల్లి ప్రెస్? అకాడమీ కార్యాలయంలో వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులకు, వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామన్నారు. విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం

వివరాలు 2లో..

## ఐపీఎల్ వాయిదా

### లీగ్‌ను సస్పెండ్ చేసిన బీసీసీఐ

**ఐపీఎల్ ఆగిపోయింది. భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో లీగ్‌ను వారం పాటు సస్పెండ్ చేస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది.**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. పాకిస్థాన్ ఉగ్రదాడులు, భారత్ స్పందనతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో బీసీసీఐ లీగ్‌ను వారం రోజుల పాటు సస్పెండ్ చేసింది. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలు ముఖ్యమని చెప్పింది. పొరుగు నగరాలు జమ్ము, పఠాన్‌కోట్‌లో వాయు దాడి హెచ్చరికల కారణంగా గురువారం ధర్మశాలలో పంజాబ్,

వివరాలు 2లో..

## హంద్రీనీవా నీటి విడుదలకు ముహూర్తం ఖరారు

- ఉరవకొండ నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన
- జులై 10వ తేదీన హంద్రీనీవా నీటిని విడుదల చేస్తామని ప్రకటన
- రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి

రాయలసీమ ప్రాంతానికి జీవనాడి అయిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా జూలై 10వ తేదీన నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని చాయాపురంలో హంద్రీనీవా పనులను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన ప్రసంగించారు.

వివరాలు 2లో..



## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబు బెదిరింపు




హైదరాబాద్: ఆపరేషన్‌సిందూర్ వేళ శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబు బెదిరింపు రావడం కలకలం రేపుతోంది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి

వివరాలు 2లో..

## 96 ఏళ్ల వృద్ధ అభిమానితో కలిసి భోజనం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- 96 ఏళ్ల వీరాభిమాని పోతుల పేరంటాలుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భోజనం
- పేరంటాలు కోరిక మేరకు జనసేన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానం
- ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు, చీర బహూకరణ

వివరాలు 2లో..



# పాక్‌కు మళ్లీ భంగపాటు

దాయాది దేశం పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో శుక్రవారం పగటిపూట కాస్త ప్రశాంతత నెలకొన్నా చీకటి చిక్కబడిన తర్వాత మరోసారి భారత్‌పై దుస్సాహసానికి ఒడిగట్టింది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాలపైకి వరసగా డ్రోన్లు పంపింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని పంపిన డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా నిర్వీర్యం చేసి సత్తా చాటుకుంది. డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడాలనే ప్రయత్నాన్ని గురువారమే సైన్యం తిప్పికొట్టగా ఏమాత్రం బుద్ధిమారని పాక్ మరోసారి విఫలయత్నం చేసి, చేతులు కాల్చుకుంది. జమ్మూ, ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించింది. బారాముల్లా జిల్లాలో పాక్ డ్రోన్లను సైన్యం పేల్చివేస్తుంటే ఆకాశమంతా వెలుగులు కనిపించాయి. సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. ఆ మేరకు ప్రజలకు సూచనలు జారీ అయ్యాయి. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి జమ్మూ, సాంబ జిల్లాల్లో ఫిరంగులతో భారీగా శత్రుమూకలు విరుచుకుపడ్డాయి. వాటితోపాటు పఠాన్‌కోట్, ఉధంపుర్, నగ్రోటా, జైసల్మేర్, అఖ్నూర్ ప్రాంతాలపైకి పాక్ పంపిన 50 డ్రోన్లను భారత ఆర్మీ కూల్చేసింది. శ్రీనగర్ ప్రజలకు ముందు జాగ్రత్తలు చెప్పడానికి మసీదుల్లోని లౌడ్ స్పీకర్లను వాడాల్సి వచ్చింది. జమ్మూ డివిజన్ ఉధంపుర్‌లో పూర్తిగా బ్లాక్ అవుట్ పాటించారు. ఆ ప్రాంతంలో భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. జమ్మూ, అఖ్నూర్, జైసల్మేర్, హరియాణాలోని అంబాలా, పంచ్‌కుల, పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్, అమృత్‌సర్, హోషియార్‌పుర్, మోగా, జలంధర్, ఫజిల్కా సహా పలు సరిహద్దు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

### అటువైపు భారీ నష్టం?

పుంఛ్, రాజౌరీ, ఉరీ సెక్టార్లలో దాడుల్ని భారత సైన్యం తిప్పికొట్టినప్పుడు పాక్‌కు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. మరో సరిహద్దు రాష్ట్రమైన రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో గగనతల దాడులకు పలుమార్లు హెచ్చరికలు జారీ అయ్యాయి. పాక్ నుంచి వస్తున్న డ్రోన్లను గాల్లోనే మన వ్యవస్థలు పేల్చేశాయి. పోఖ్రాన్‌లోనూ సైరన్లు మోగించి విద్యుత్తు నిలిపేశారు. జోధ్‌పుర్, బాడ్‌మేడ్, శ్రీగంగానగర్ వంటిచోట్లా పూర్తిగా చీకట్లు అలముకున్నాయి. ఈ రాష్ట్రంలోని ఐదు సైనిక స్థావరాలపై పాక్ దృష్టి పడటంతో అత్యంత అప్రమత్తత ప్రకటించారు. కశ్మీర్ లోయలోనూ బ్లాకౌట్ పాటించారు. ఇళ్లలోనే ఉండాలని, లైట్లు ఆపేయాలని పోలీసులు సూచించారు. జమ్మూలో, దక్షిణ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. జమ్మూ, సాంబా, పఠాన్‌కోట్ జిల్లాల్లో డ్రోన్లను గుర్తించి కూల్చివేసినట్లు రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఉధంపుర్, నగ్రోటాల్లోనూ డ్రోన్లకు ఇదే గతి పట్టించారు.

### దీటుగా బదులిచ్చాం

చీకట్లో దొంగదెబ్బ కొట్టడానికి పాకిస్థాన్ గురువారం రాత్రి వేర్వేరు రూపాల్లో చేసిన అన్ని ప్రయత్నాలకు దీటుగా జవాబిచ్చినట్లు భారత సైన్యం ప్రకటించింది. పశ్చిమ సరిహద్దులో డ్రోన్లు, మందుగుండు సామగ్రితో విరుచుకుపడిన పాక్‌కు తగిన రీతిలో సమాధానం లభించిందని తెలిపింది. జమ్మూలో పాక్ సరిహద్దు ద్వారా మన దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఏడుగురు ఉగ్రవాదుల్ని సైన్యం మట్టుబెట్టింది. పాక్ ప్రయోగించిన ఫిరంగి గుళ్ల వల్ల పుంఛ్ జిల్లాలో ఒక పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. పెద్దశబ్దాలతో పేలుళ్లు సంభవించగా వెంటనే సైరన్లు మోగించి, విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. విమానాశ్రయాలు, కీలకమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచారు. అత్యవసర వ్యవస్థల పనితీరును కేంద్రం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. అవసరమైతే ప్రాదేశిక సైన్యం (టీఏ) సేవల్ని వినియోగించుకునేందుకు కేంద్ర సర్కారు అనుమతి మంజూరు చేసింది. రాష్ట్రాల్లో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో ఆస్తులకు, ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా మరిన్ని చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ ఇళ్లలోనే ఉండాలని, బాల్కనీల్లోకి రావద్దని చండీగఢ్‌లో సైరన్లు మోగించారు. దిల్లీలో పలుచోట్ల సైరన్లతో హెచ్చరించే వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో కనీసం 24 విమానాశ్రయాల్లో ఈ నెల 15 వరకు పౌరవిమాన సర్వీసుల రాకపోకలను నిలిపివేశారు. చండీగఢ్, శ్రీనగర్, అమృత్‌సర్, లుధియానా, భుంటార్, కిషన్‌గఢ్, పటియాలా, శిమ్లా, ధర్మశాల, బఠిండా, జైసల్మేర్, జోధ్‌పుర్, లేహ్, బీకానేర్, పఠాన్‌కోట్, జమ్మూ, జామ్‌నగర్, రాజ్‌కోట్, భుజ్ తదితర విమానాశ్రయాలను మూసివేసినట్లు పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. మార్కెట్లు, రైల్వేస్టేషన్లు, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘా పెంచారు. బాంబు నిర్వీర్యక దళాలతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

### సీనియర్ అధికారులతో సమాలోచనలు

జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, సరిహద్దు భద్రత దళం (బీఎస్‌ఎఫ్), కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సీఐఎస్‌ఎఫ్) డైరెక్టర్ జనరళ్లు, హోంశాఖ సీనియర్ అధికారులతో అమిత్‌షా భేటీ అయ్యారు. సరిహద్దులో, విమానాశ్రయాల్లో భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు యత్నించిన పాక్ ఉగ్రవాదుల్ని గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తించి వారిలో కనీసం ఏడుగురిని మట్టుపెట్టినట్లు బీఎస్‌ఎఫ్ తెలిపింది. ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని పేర్కొంది. వారి చొరబాటుకు వీలుగా పాక్ రేంజర్లు ధన్‌బార్‌లోని గస్తీ శిబిరం నుంచి కాల్పులు జరుపుతుండటంతో దానినీ, అక్కడి ఒక బంకర్‌ను మన దళాలు ధ్వంసం చేశాయి. సరిహద్దుల్లో శత్రు దేశానికి చెందిన పలు సైనిక శిబిరాలను మన దళాలు ధ్వంసం చేశాయి. దానికి సంబంధించిన వీడియోను భారత సైన్యం విడుదల చేసింది. ట్యాంకు విధ్వంసక క్షిపణులతో వీటిని ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.

### చండీగఢ్‌లో సైరన్లు

చండీగఢ్‌లో ఉదయం మళ్లీ ఎయిర్ సైరన్ శబ్దాలు వినిపించాయి. పాక్ నుంచి దాడులు జరిగే అవకాశం ఉందంటూ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ హెచ్చరించింది. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని, బాల్కనీల్లోకి కూడా రావొద్దని తెలిపింది. పంచ్‌కుల, మొహాలీ, పటియాలా, అంబాలాలోనూ ఇదే విధమైన హెచ్చరికలు చేశారు. జమ్మూలోనూ సైరన్లు మోగాయి. తెల్లవారుజామున 4.15 గంటల ప్రాంతంలో పేలుడు శబ్దాలు వినిపించడంతో నగరాన్ని బ్లాకౌట్ చేశారు. జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా సరిహద్దు ప్రాంతాల్లో పాక్ దాడులన్నింటినీ భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి పాక్‌కు రుణ మంజూరును భారత్ గట్టిగా వ్యతిరేకించింది. ఆ నిధుల్ని పాకిస్థాన్ తీవ్రవాదుల కోసం వాడొచ్చని అభ్యంతర పెట్టింది. ఆ తర్వాత ఐఎంఎఫ్ 100 కోట్ల డాలర్ల రుణం ఇవ్వడానికి అంగీకరించిందని పాక్ ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

# హంద్రీనీవా నీటి విడుదలకు ముహూర్తం ఖరారు

- మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టులో ఫేజ్-1, ఫేజ్-2 కింద చేపడుతున్న 554 కిలోమీటర్ల కాలువ లైనింగ్, వెడల్పు పనుల కోసం ప్రభుత్వం రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో హంద్రీనీవా పనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, ఫలితంగా ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటిని శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును బనకచర్లతో అనుసంధానించడం పూర్తయితే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని, కరవు అనే మాటే వినిపించదని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రాజెక్టు పూర్తయితే లక్షల ఎకరాలకు ప్రయోజనం

హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కలిపి సుమారు 1,98,000 ఎకరాలకు, ఫేజ్-2 కింద అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం వివరించారు. ఈ నీటితో ఉద్యాన పంటలు సాగు చేసుకుంటే రైతుల ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతుందని సూచించారు. మైక్రో ఇరిగేషన్ విధానానికి తమ ప్రభుత్వ హయాంలోనే శ్రీకారం చుట్టామని, దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చిన ఘనత తమదేనని గుర్తు చేశారు.

### గత ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు

2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం నీటిపారుదల రంగం కోసం రూ.70 వేల కోట్లు ఖర్చు చేయగా, ఒక్క రాయలసీమలోనే రూ.12,441 కోట్లు వెచ్చించామని చంద్రబాబు తెలిపారు. హంద్రీనీవా కోసం రూ.4,200 కోట్లు ఖర్చు చేసి, కాలువ వెడల్పును 10 మీటర్ల నుంచి 16.5 మీటర్లకు పెంచామని, 40 టీఎంసీల నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు.

"గత ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా? ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా? కాల్వల్లో గంప మట్టి తీశారా?" అంటూ గత ప్రభుత్వ పనితీరును ప్రశ్నించారు. కియా పరిశ్రమను అనంతపురం జిల్లాకు తీసుకురావడానికి ఆరు నెలల్లో గొల్లపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీటి సమస్యను అధిగమించామని గుర్తుచేశారు.

### చాయాపురం గ్రామస్థురాలు పార్వతికి చంద్రబాబు హామీ

ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, టెక్స్‌టైల్ పార్క్ మంజూరు, గొట్టిపాడు వద్ద బ్రిడ్జి నిర్మాణం, కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, జీడిపల్లి నిర్వాసితులకు పరిహారం వంటి హామీలను నెరవేరుస్తామని తెలిపారు. చాయాపురం గ్రామస్థురాలు పార్వతి తన దీనస్థితిని వివరించగా, ఆమె కుటుంబానికి ఇల్లు, పిల్లల పేరిట డిపాజిట్లు, ఉపాధి కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మార్గదర్శులుగా అనంతయ్య, రామకృష్ణలు పార్వతి కుటుంబానికి, చాయాపురంలోని మరికొన్ని కుటుంబాలకు అండగా నిలుస్తామని ముందుకు వచ్చారు.

# ఐపీఎల్ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

దిల్లీ జట్ల మధ్య మ్యాచ్ అర్ధంతరంగా నిలిచిపోవడంతో టోర్నీ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్న సంగతి తెలిసిందే. "మిగిలిన ఐపీఎల్‌ను వెంటనే వారం రోజుల పాటు సస్పెండ్ చేయాలని బీసీసీఐ నిర్ణయించింది" అని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. "సంబంధిత అధికారులు, భాగస్వాములను సంప్రదించి, పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి కొత్త షెడ్యూలు, వేదికలకు సంబంధించి తదుపరి వివరాలను వెల్లడిస్తాం" అని చెప్పాడు. వాస్తవ షెడ్యూలు ప్రకారం ఐపీఎల్ ఈ నెల 25న కోల్‌కతాలో ముగియాల్సివుంది. శుక్రవారం జరగాల్సిన లఖ్‌నవూ, బెంగళూరు మ్యాచ్ సహా టోర్నీలో ఇంకా 16 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. "భారత ప్రభుత్వం, సాయుధ దళాలు, దేశ ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాం" అని ప్రకటనలో బీసీసీఐ పేర్కొంది. ఈ దేశానికి క్రికెట్ అంటే ఎంత ఇష్టమున్నా.. దేశ సార్వభౌమాధికారం, సమగ్రత, భద్రత కన్నా ఆట ఎక్కువ కాదని బోర్డు అభిప్రాయప డింది. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడిలో 26 మంది మరణించిడంతో తీవ్రంగా స్పందించిన భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మిసైల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల మధ్య ఘర్షణతో ఐపీఎల్‌లో ఆడుతోన్న విదేశీ ఆటగాళు ఆందోళనకు గురయ్యారు. వచ్చే కొన్ని రోజుల్లో వాళ్లు స్వదేశానికి వెళ్లిపోనున్నట్లు సమాచారం. నిరుడు వేలంలో 10 ఫ్రాంఛైజీలు మొత్తం 62 మంది విదేశీ ఆటగాళ్లను కొనుక్కున్నాయి. "ముందు దేశం" అని లీగ్ సస్పెన్షన్ అనంతరం లఖ్‌నవూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

ఇదే తొలిసారి కాదు: బయటి కారణాల వల్ల ఐపీఎల్‌కు ఆటంకం కలగడం ఇదే తొలిసారి కాదు. వివిధ కారణాల వల్ల గతంలో నాలుగుసార్లు లీగ్‌ను విదేశాల్లో నిర్వహిం చారు. లోక్‌సభ ఎన్నికల వల్ల 2009లో మొత్తం టోర్నీని దక్షిణాఫ్రికాలో నిర్వహం చారు. 2014లోనూ కొన్ని మ్యాచ్‌లను యూఏఈలో ఆడించారు. 2020లో కరోనా కారణంగా టోర్నీని యూఏఈకి తరలించారు. ఆ తర్వాతి సంవత్సరం టోర్నీ భారత్‌లో బయో బబుల్‌లో ప్రారంభమైంది. కానీ ఆటగాళ్లు కరోనా బారిన పడడంతో లీగ్ ఆగిపోయింది. మిగిలిన మ్యాచ్‌లను యూఏఈలో ఆడించారు. టికెట్ల డబ్బులు వెనక్కి: ఐపీఎల్ వాయిదా నేపథ్యంలో టిక్కెట్లు కొనుక్కున్న అభిమానులకు ఫ్రాంఛైజీలు డబ్బులు వాపస్ ఇవ్వనున్నాయి. శనివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ టిక్కెట్ల డబ్బులు ప్రేక్షకులకు తిరిగి చెల్లిస్తామని ఫ్రాంఛైజీ ప్రకటించింది. మిగతా వేదికల్లో కూడా ఇప్పటికే బుక్ చేసుకున్న టిక్కెట్ల డబ్బులు ఆయా ఫ్రాంఛైజీలు రీఫండ్ చేయనున్నాయి.

### మళ్లీ ఎప్పుడు?

ఐపీఎల్ వాయిదా వారం రోజులని బీసీసీఐ ప్రకటించింది కానీ.. ఆ వెంటనే టోర్నీ మళ్లీ మొదలు కావడం కష్టమే. మిగతా 16 మ్యాచ్‌ల నిర్వహణకు 10-12 రోజులు అవసరం. సెప్టెంబరులో ఆసియాకప్‌ను రద్దు చేసి ఆ సమయంలో ఐపీఎల్‌ను నిర్వహించడమే ఇప్పుడు బీసీసీఐ ముందున్న ఉత్తమ మార్గం. కశ్మీర్‌లో ఉగ్రదాడుల దాడుల నేపథ్యంలో ఆసియాకప్ జరగడంపై ఇప్పటికే అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీకి తటస్థ వేదికలో భారత్ ఆతిథ్యమివ్వాల్సివుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో ఏ స్థాయిలోనూ క్రీడా సంబంధాలను భారత్ పునరుద్ధరించే అవకాశం లేదు. ఆసియాకప్‌నకు సెప్టెంబరులో 19 రోజుల విండోను కేటయించారు. "దుష్ట దేశం (పాకిస్థాన్)తో యుద్ధం జరిగే అవకాశమున్న నేపథ్యంలో క్రికెట్ కొనసాగడం సరి కాదు. సాధారణ పరిస్థితులు నెలకొన్నాక ఆటలను కొనసాగించవచ్చు. పైగా విదేశీ ఆటగాళ్లు, కోచ్‌లు ఆందోళన చెందడం, స్వదేశానికి వెళ్లిపోవాలనుకోవడం సహజం" అని లీగ్ సస్పెన్షన్ అనంతరం ఓ సీనియర్ బీసీసీఐ అధికారి అన్నాడు. బాగా ఆలోచించాకే లీగ్ సస్పెన్షన్‌పై బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లీగ్ తిరిగి ఎప్పుడు పెట్టినా ఎక్కువ డబుల్ హెడర్లతో పది రోజుల్లోపు ముగించే అవకాశముంది.

# అగ్నివీరుడా వందనం..

- మొదటి పేజీ తరువాయి

జమ్మూ కశ్మీర్ సరిహద్దులో సేవలు అందిస్తూ గురువారం అర్ధరాత్రి పాక్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో అమరుడయ్యారు. మురళి స్వస్థలం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండా. తండ్రి శ్రీరాంనాయక్, తల్లి జ్యోతిబాయి. మురళికి చిన్నతనం నుంచి దేశభక్తి ఎక్కువని.. అందుకే రైల్వేలో వచ్చిన ఉద్యోగాన్ని కూడా వదిలి ఆర్మీలో చేరారని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. 2022 డిసెంబరులో గుంటూరులో జరిగిన ఎంపిక ప్రక్రియలో అగ్నివీర్‌గా సెలెక్ట్ అయ్యారు. తొలుత పంజాబ్, అస్సాంలలో పనిచేసినట్లు తండ్రి శ్రీరాంనాయక్ చెప్పారు రెండున్నరేళ్ల సర్వీసు పూర్తికావడంతో మరో ఏడాదిన్నరలో అగ్రిమెంట్ పూర్తి చేసుకుని వస్తాడని కలలుకంటున్న తల్లిదండ్రులు.. మురళి వీరమరణం గురించి తెలిసి దుఃఖసాగరంలో మునిగిపోయారు. తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మురళి తల్లిదండ్రులు తమ ఏకైక కుమారుడిని ఉన్నత స్థాయిలో చూడాలని ఆశించారు. ఇందుకోసం ఎన్ని కష్టాలకైనా సిద్ధమై పనుల కోసం ముంబయికి వెళ్లారు. అక్కడ తండ్రి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుండగా, తల్లి ఇళ్లలో పనులు చేస్తున్నారు. మురళిని నాగినాయని చెరువు తండాలో అమ్మమ్మ దగ్గర ఉంచి చదివించారు. మురళి పదో తరగతి వరకు సోమందేపల్లిలో, ఇంటర్మీడియట్, డిగ్రీ అనంతపురంలో పూర్తి చేశారు. శ్రీరాంనాయక్, జ్యోతిబాయి దంపతులు తండాలో మంగళవారం జరిగిన జాతరలో పాల్గొనడానికి ముంబయి నుంచి వచ్చారు. బంధువులు, సన్నిహితులతో ఆనందంగా గడిపారు. అంతలోనే ఈ దుర్వార్త వినాల్సి వచ్చిందని రోదిస్తున్నారు. 'పంజాబ్‌లో పని చేస్తున్నట్లు చెప్పాడే తప్ప జమ్మూ కశ్మీర్‌లో డ్యూటీ అని మాకు చెప్పనేలేదు' అని మురళి తండ్రి శ్రీరాంనాయక్ తెలిపారు. 'గురువారం ఉదయం మాతో వీడియో కాల్ మాట్లాడాడు. తాను బాగున్నానని చెప్పాడు. మేం ఎలా ఉన్నామని అడిగాడు. అంతలోనే ఈ దుర్వార్త వినాల్సి వచ్చింది' అంటూ బంధువులు ఆవేదన వ్యక్తంచేశారు.

### పెళ్లి చేయాలని.. ఇల్లు కట్టుకుని..

గారాబంగా పెంచుకుంటున్న కుమారుడికి పెళ్లి చేయాలనే యోచనతో తండాలో ఇటీవలే కొత్తగా ఇల్లు కట్టుకున్నారు. అతడి మరణవార్తతో ఇక తామెవరి కోసం బతకాలంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. మురళీనాయక్ భౌతికకాయం శనివారం కళ్లితండాకు చేరనుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. అదేరోజు ప్రభుత్వ అధికార లాంఛనాలతో స్వగ్రామంలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

### మంత్రి సవిత రూ. 5 లక్షల సాయం

మురళీనాయక్ వీరమరణం గురించి తెలిసి బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత శుక్రవారం తండాకు చేరుకుని ఆయన తల్లిదండ్రులను ఓదార్చారు. తనవంతు సాయంగా రూ.5 లక్షల చెక్కు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా ఆదుకుంటాయని భరోసా ఇచ్చారు. తండ్రి శ్రీరాంనాయక్ కోరిక మేరకు యువతకు స్ఫూర్తినిచ్చేలా తండాలోని వారి సొంత పొలంలో విగ్రహం ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

## ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నా..

## భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ CM రేవంత్ కీలక పిలుపు

తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి కి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. "మన దేశ ధీర సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు, మన సరిహద్దులను, ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అందిస్తున్న అసమాన సేవలకు చిన్న సహకారంగా, ఒక భారతీయుడిగా నేను నా ఒక నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందిస్తున్నాను. ఈ పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని నా సహచరులు, పార్టీ నాయకులతో పాటు ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నాను. మన సాయుధ దళాలకు అండగా నిలుద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో బాంబు పెట్టామంటూ అధికారులకు మెయిల్ వచ్చింది . దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్ పోర్ట్ లో తనిఖీలు చేపట్టారు. అది ఫేక్ బెదిరింపా.. లేక నిజంగానే బాంబు పెట్టారా అనే కోణంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. భారత్?%-% పాక్? ఉద్రిక్తత వేళ బాంబు బెదిరింపు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి పేజీ తరువాయి

అకాడమి ఖర్చు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్?డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదన్నారు. తమ ప్రాణాలను లెక్క చేయకుండా జర్నలిస్టులు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

### నకిరేకల్?లో భారత్? ఆర్మీకి మద్దతుగా ర్యాలీ

నల్గొండ జిల్లా నకిరేకల్?లో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు . ఈ మేరకు విద్యార్థులు, పోలీసులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్?కుమార్?రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీలు నెలికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తదిరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్త పరిస్థితులు.. బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ మేరకు సూచనలు చేశారు. సవాళ్లతో కూడిన సమయంలో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధరించడంలో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

"కార్యాలయాలతోపాటు డిజిటల్ విధానంలో బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాగేలా చర్యలు తీసుకోవాలి. ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచాలి. యూపీఐ సేవలు సజావుగా సాగేలా జాగ్రత్త వహించాలి. ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలి. దేశ సరిహద్దు ప్రాంతాల్లోని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబాల భద్రతకు చొరవ చూపాలి. ఈ విషయంలో భద్రతా ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలి" అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకుల ప్రతినిధులను ఆదేశించారని కేంద్ర ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

## 96 ఏళ్ల వృద్ధ అభిమానితో కలిసి భోజనం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోమారు తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తన పట్ల అపారమైన అభిమానం కలిగిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి ఆయన భోజనం చేసి, ఆమె ఆనందానికి కారణమయ్యారు. కాకినాడ జిల్లాకు చెందిన పేరంటాలు, పవన్ కల్యాణ్‌తో భోజనం చేయాలనే తన చిరకాల వాంఛను వ్యక్తం చేయగా, ఉప ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆమెను జనసేన క్యాంపు కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, పేరంటాలు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ఆమెతో కలిసి భోజనం చేశారు. అంతేకాకుండా, ఆ వృద్ధురాలికి లక్ష రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించి, కొత్త చీరను కూడా బహూకరించారు. ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తమ ఇంటి మనిషిలా కలిసి భోజనం చేయడం, ఆప్యాయంగా పలకరించడంతో పేరంటాలు సంతోషం వర్ణనాతీతం. ఈ అపురూప దృశ్యాలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. కాకినాడ జిల్లా, కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన పోతుల పేరంటాలు, పవన్ కల్యాణ్ మరియు జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 సార్వత్రిక ఎన్నికలలో పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, పేరంటాలు తమ గ్రామంలోని వేగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, పొర్లు దండాలు సమర్పించారు. పవన్ గెలుపొందితే అమ్మవారికి వెండి గరగ చేయించి సమర్పిస్తానని కూడా మొక్కుకున్నారు. ఎన్నికలలో పవన్ కల్యాణ్ ఘనవిజయం సాధించడంతో, తన మొక్కును తీర్చేందుకు పేరంటాలు సిద్ధమయ్యారు. తనకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న పింఛను డబ్బుల నుంచి ప్రతినెలా రూ.2,500 చొప్పున దాచిపెట్టారు. అలా 2025 మే నెల నాటికి రూ.27,000 సమీకరించి, ఆ మొత్తంతో వేగులమ్మ తల్లికి వెండి గరగ చేయించి సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ క్రమంలోనే, పవన్ కల్యాణ్‌ను కలిసి ఆయనతో భోజనం చేయాలనే తన కోరికను స్థానిక నాయకుల వద్ద వెల్లడించారు. ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో, ఆయన వెంటనే స్పందించి పేరంటాలును క్యాంపు కార్యాలయానికి పిలిపించి, ఆమె ఆకాంక్షను నెరవేర్చారు. ఈ ఘటన పవన్ కల్యాణ్ అభిమానుల పట్ల చూపే ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.

## జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల మనుబోతులగడ్డ మం: ఖానాపూర్ ఎల్కుర్తి ముద్దుబిడ్డ తెలుగు ఉపాధ్యాయుడు సుధాకర్ కు సత్కారం



**సి కె న్యూస్ మే 9 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
హైదరాబాద్ త్యాగరాయ భవనం లో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనానికి బేరె సుధాకర్ తెలుగు స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనుబోతుల గడ్డ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునికి అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొనడానికి ఆహ్వానం వచ్చింది . మే 8వ తేదీ గురువారం రోజు తెలుగు భాషా చైతన్య సమితి, ఆంధ్ర పరిషత్తు సమ్మిళితంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవిత గానం చేసి సన్మానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 35 వ వార్డ్ లో నూతన వీధి దీపాలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో విశాఖ నగర మేయర్ పదవి పీఠం అధిరోహించిన వారం రోజుల్లో లోనే శాశ్వత వీధి దీపాల పరిష్కారం చేయడం కోసం కృషి చేయడం జరిగినది గత మూడు రోజుల నుంచి ఈరోజు మా 35 వార్డులో వెలగని వీధి దీపాలు మరియు నూతన వీధి దీపాలు దగ్గరుండి అమర్చడం జరిగినది మేయర్ పదవి స్వీకారం చేసిన అనితికాల%శీ% లోనే వచ్చిన ఈ మార్పు కి కార్పొరేటర్ కాకుండా వార్డులో ఉన్న ప్రజలు కూడా చాలా మేయర్ పని తీరు కొనియాడడం జరిగినది.

## రూ.పది లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

- రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** శివారు ప్రాంతం నెల్లిమెట్టలో చేపట్టిన పోలీసుల తనిఖీలలో రూ. 10 లక్షల నకిలీ కరెన్సీస్వాధీనం చేసుకున్నామని రూరల్ సిఐ రేవతమ్మ తెలిపారు. రూరల్ ఎస్సై రాజారావు, గొలుగొండ ఎస్సై రామారావు ఆధ్వర్యంలో చేప ట్టిన తనికెళ్లలో ఒక కారు ఆపి ఉండడం గమనించారు. కారు దగ్గరికి వెళ్తుండగా పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు పరార్ అవ్వగా ముగ్గురు పట్టుపడ్డారని పేర్కొన్నారు. నిందితులు విజయనగరం జిల్లాకు చెందిన నిమ్మల మనోహర్, తమ్మినేని సుమంత్ కుమార్, నిమ్మల మన్మధ తదితరు వ్యక్తులు రైస్ పుల్లింగ్ పేరుతో అమాయ క ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైస్ పుల్లింగ్ పేరిట ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నిందితుల వద్ద నుండి అసలు సొమ్ము రూ. 2.60 లక్షలు, మరో రూ. పది లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

# పూల్ కలాసీల సమస్య పోర్టు చేర్మన్ తో చర్చిస్తా



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** పోర్టు చైర్మన్ తో చర్చించి పూలు కలాసి సమస్యను పరిష్కరిస్తానని విశాఖ వన్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ హామీ ఇచ్చారు పూలు కలాసీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గురువారం విశాఖ వన్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు గత 30 ఏళ్లుగా పోర్టులో వివిధ విభాగాల్లో పనిచేస్తూ చాలీచాలని జీతంతో కొట్టుమిట్టాడుతున్నామని వారు వివరించారు పోర్టు యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని తమ ఆవేదనని వ్యక్తం చేశారు పూలు కలసి పేరుతో కంప్యూటర్ ఆపరేటర్ గా , క్రేన్ ఆపరేటర్ గా , పంప్ ఆపరేటర్ గా , సెక్యూరిటీ గార్డుగా , క్లార్క్ లు గా ఎలక్ట్రీషియన్ గా , వివిధ రకాలుగా మేము వివిధ విభాగాలలో పనిచేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం లేకుండా కేవలం పూలు కళాశాల గానే మా జీవితాలు ముగిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ మీరందరూ నా వెంట వస్తే చైర్మన్ తో పర్సనల్ గా మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు అనంతరం పోర్టు చైర్మన్ కి ఈ సమస్యను వివరిస్తూ ఒక లెటర్ ని ఎమ్మెల్యే రాయడం జరిగింది . వినతి పత్రం సమర్పించిన వారిలో పూల్ కలసి యూనియన్ ప్రతినిధులు వాసుపల్లి ,రాము శంకర్ , కలిసా , శ్రీనివాసు భీమారావు , పొట్టి హరి ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళాశక్తి పెరిగితే దేశ శక్తి పెరుగుతుంది

- అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలి
- చట్టాలపై అవగాహన అవసరం
- ఎన్ టీ పి సి బాలికా సాధికారత కార్యక్రమంలో హోం మంత్రి అనిత




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** మహిళాశక్తి పెరిగితే దేశ శక్తి పెరుగుతుందని హోం మంత్రి అనిత అన్నారు.అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఎన్ టీ పి సి సింహాద్రి దీపాంజలి నగర్‌లోని సకుంతల ఆడిటోరియంలో ఎన్ టీ పి సి ఆధ్వర్యంలో బాలికా సాధికారత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత స్వప్నాల విమానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఎన్ టీ పి సి వంటి సంస్థలు బాలికల సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని అన్నారు. అనకాపల్లి జిల్లాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఆడపిల్లల ప్రతిభ కొనియాడదగినదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తెలివితేటలలో ముందుండటం ప్రశంసించదగిన విషయం అన్నారు. గంజా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ఎన్ టీ పి సి సంస్థ మరింత అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను విద్యలో ముందుండేలా చూడాలని కోరారు. చదువే మంచి ఆస్తి, చదువును మించిన ఆస్తి లేదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కు ఫండ్ వితరణ



**పలమనేరు మే 9 సీకే న్యూస్**
దేశ రక్షణకై శ్రమిస్తున్న సైనికులకు, మనోధైర్యాన్ని నింపడానికి చిన్నపాటి నగదు వితరణ.
వివరాలు
పలమనేరులోని, శ్రీ వాసవి ఆర్యవైశ్య 365 గ్రూపు వారు మన సైనికుల కోసం ఆర్మీ ఫండ్ 25 వేల రూపాయలు చెక్కును, ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.వి రాఘవులు గారికి సైనిక్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....మన సైనికుల కోసం, మన దేశ రక్షణకై ,ఇటువంటి కార్యక్రమాలు చాలా ఉన్నతంగా ఉంటాయని, జిల్లాలో, ఇదే మొదటి చెక్కు కావడం గమనార్హమని ప్రశంసించారు.
జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.వి. రాఘవులు మాట్లాడుతూ ...
సైనికుల శ్రమను, సైనికుల దేశభక్తిని గుర్తించి, వారికి చేయూతనిస్తూ.
మనోధైర్యాన్ని నింపే ఇలాంటి కార్యక్రమాలు ప్రశంసనీయమని ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య 365 గ్రూపు మెంబర్లు ఎల్లంపల్లి నరేంద్రబాబు శ్రీపురం సురేష్ కుమార్ భాగీరథి లక్ష్మీపతి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కెవి రాఘవులు, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వినాయక రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులకు అందని సంక్షేమ ఫలాలు...

- ప్రభుత్వం మారిన మంజూరు కానీ రేషన్ కార్డులు,పింఛన్లు...
- రాజకీయ జోక్యంతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు..
- ఆరు గ్యారెంటీలు అమలులో ప్రభుత్వం విఫలం..
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...
- వందలాది మందితో ఎండిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,** అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణం లో అన్ని వార్డులలో సర్వే నిర్వహించడం జరిగిందని వచ్చిన సమస్యలను ప్రజలను కదిలించి వారి సమక్షంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పద్ధతుల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఫించన్లు కొత్తగా ఇవ్వలేదని, ప్రభుత్వం మారిన అదే పరిస్థితి కొనసాగుతోందని నేటికీ కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు కాకపోవటం దారుణమని అన్నారు. అనేక మంది పేదలకు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు.భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా కరకట్ట ఎత్తు పెంచి పొడిగించి పటిష్ట పరచాలని అందుకు జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు కృషి చేయాలని అన్నారు. సుభాష్ నగర్ శివారులో పొడిగిస్తున్న కరకట్ట పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శివారు కాలనీలలో కరెంటు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని అన్నారు. రామాలయం దగ్గరలో కరకట్టపై చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాస్,ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్,డి రాఘవయ్య, కొలగాని రమేష్, డి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగి నిరంజన్ రెడ్డి



**పెబ్బేర్ మున్సిపాలిటీ మే/ 9 (సి కే న్యూస్)**కంచిరావుపల్లి తండా లో లాలూ నాయక్ చిన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ , బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు గోపాల్, వెంకటేష్ విజయ్, లింగ, బాలు, మోత్య శివ, బాబు, దేవుజి ,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..

- జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా శుభ్రం చేయాలి..
- సీతారామ కాలువల ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలి.
- సీతారామ కెనాల్ పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మే 09,**ములకలపల్లి మండలం సీతారామయ్య ఎత్తిపోతల పథకం అక్విడెక్ట్ ( సూపర్ ప్యాసేజ్ ) కూలిన పిల్లర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ శాఖ అధికారుల ను ఆదేశించారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కు వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కి. మీ. వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్లు కాలువలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలింది, కూలిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు నారాయణ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నాటికి పిల్లర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉన్న గడ్డి, చెట్లను మరియు చెత్తను శుభ్రం చేయాలని, వర్షాకాలం గోదావరికి నీటి ప్రవాహం రాగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని, అప్పుడు నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కెనాల్ ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం నాటికి సీతారామ కాలువలో ఉన్న మరమ్మత్తులు, మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. వచ్చే వర్షాకాలం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరహా చెరువులు మరియు ప్రాజెక్టులను నింపడానికి సన్నద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు వద్ద ప్యాకేజ్ 9 పనులను మంత్రి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయలక్ష్మి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగుంట లో కట్ట మైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో కట్టమైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రతిష్ట సందర్భంగా పూజారి సర్వదేవభట్ల ఆంజనేయ శర్మతోలి పాటు ఆరుగురు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ,దీక్ష ధారణ పుణ్య హవచనం, అఖండ దీపారాధన, మైసమ్మ రుద్ర గాయత్రి హెూమం, యంత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. కూనంనేని,కొత్వాల, షాబీర్ పాషా లను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కే షాబీర్ పాషా, కమిటీ సభ్యులు ఎర్రగుంట సాంబశివరావు, గంగా కృష్ణ,



మండల సత్యనారాయణ,ఆరేపల్లి సత్యనారాయణ,రచ్చ వెంకటేశ్వర్లు , దిడ్డి రాంబాబు, ఎర్రంకి నాగభూషణం, బూర వెంకటేశ్వర్లు, మల్లేష్, ఎల్లుల సత్యం, ఫకీరయ్య, మేక నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మాలోతు కోటి, నాయక్ బి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాటవారి పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే.



**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 9.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మాజీ కాట బాలరాజు అన్నమ్మ కుమారుడు సిరిల్ రాజు వివాహానికి హాజరై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వరుడు,సీరియల్ రాజు వధువు, నికోల్ ను నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తమల శ్రీనివాస్ విన్సెంట్ ఇన్నయ్య జాన్దీర్ సంతోష్ కాట బాలరాజు అన్నమ్మ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## వైభవంగా సామూహిక వివాహాలు..

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంలోని శ్రీ వాల్మీకి వెంకటేశ్వర స్వామి లక్ష్మీ భూదేవి ఉభయ నాంచారుల ఆలయంలో నిర్వహించిన సామూహిక వివాహ కార్యక్రమంలొ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. వారికి స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పూర్ణ, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ కరీంపాషా, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన సీతాలక్ష్మి.

**రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ) మే 09,**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కేటీఆర్ తో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, పూర్ణచందర్, నాగరాజు, షణ్ముఖ్ తదితరులు



పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు వన్ టౌన్ సీఐ జీడీ బాబు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే చీటింగ్ కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగింది.

కంప్లైంట్ నేమ్: దిలీప్ జైన్

ముద్దాయిలు: వినయ కుమార్ ,అతని భార్య: పావని.

వీరిద్దరూ.దిలీప్ జైన్ దగ్గర సుమారు కోటి రూపాయలు వరకు చీటీలు కట్టించుకొని మోసం చేసి చాలా రోజుల నుంచి తప్పించుకొని తిరుగుతున్నారు. వీరిని ఈరోజు ఎంతో కష్టపడి కమిషనర్ ఆదేశాల మేరకు అరెస్ట్ చేసి జైలుకు పంపించడం జరిగింది.

సిబ్బందిని వనతాధికారులు అభినందించడం జరిగింది.

ఎంక్వైరీ చేస్తే ఇంకా చాలామంది దగ్గర కోట్ల రూపాయలు వీరిద్దరూ కొల్లగొట్టారని సమాచారం ఉంది.

వీరిద్దరిది ఆరిలోవ.వీరిద్దరి పైన బుక్స్ కేశను నమోదు చేసి జైలు నకు పంపడం జరిగింది.

# భారతదేశ విజయాన్ని కాంక్షిస్తూ గాయత్రి హెూమం నిర్వహించిన స్వామి వివేకానంద సంస్థ

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 09 :** ఆపరేషన్ సింధూర్-2 విజయవంతంగా నిర్వహించిన భారత ఆర్మీ సైనికులకు మనోధైర్యాన్ని కలిగించాలని భారత్ మాతాని ప్రార్థిస్తూ, గాయత్రి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో స్వామి వివేకానంద సంస్థ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, తెలుగు తేజం వీర జవాన్ మురళి నాయక్ కి భారతమాత ముద్దుబిడ్డలు ఈ పోరాటంలో వీర మరణం పొందిన వీర జవాన్లకు నివాళులర్పిస్తూ విజయముతో విజయవంతముగా దూసుకుపోతున్న మన భారతదేశ సైన్యానికి పాదాభివందనాలు తెలుపుతూ, మన సైనికులకు మరింత మనోధైర్యాన్ని కలిగించాలని, కుల మతాలకు



అతీతంగా ఈ గాయత్రి హెూమ నిర్వహించామని తెలియజేశారు. "జయహెూ" ఆర్మిక సైన్యం అంటూ ట్యూషన్ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సిహెచ్ పైడ్రాజు వి నల్లరాజు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాచలం చెక్పోస్ట్ వద్ద 29.500 కేజీల గంజాయి పట్టివేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,** ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా నుంచి హైదరాబాద్ కు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానం వచ్చినటువంటి కారును నిలిపి లోపల పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.

గంజాయిని బయటకు తీసి తూకం వేయగా 29.500 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు భద్రాచలం సిఐ రహీం ఉన్నిసా బేగం తెలిపారు.

పట్టుకున్న గంజాయి విలువ రూ. 14 లక్షల 50 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదు కు చెందిన శ్రీహరి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

గంజాయితో పాటు కారును కూడా సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. గంజాయిని పట్టుకున్న కేసులో

అసిస్టెంట్ కమిషనర్ కరంచంద్ సీఐ రహీం మున్నీసా బేగం సిబ్బంది ఉన్నారు.

గంజాయిని పట్టుకున్నటువంటి భద్రాచలం పోలీసుల ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యలు అభినందించారు.

# జవాన్లకు ఘనసన్మానం.

**సికే న్యూస్ ప్రతినిధి కూసుమంచి (మే.09):** గోరీలపాడు తండలో భారత జవాన్లుగా పనిచేస్తున్న బానోతు భాస్కర్ మరియు తేజావత రమేష్ లు నెల రోజులు సెలవు తీసుకొని గ్రామానికి వచ్చారు. నిన్నటి నుంచి జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధం వలన ఈ జవాన్లకు కేంద్ర ప్రభుత్వం సెలవును క్యాన్సిల్ చేసింది. రేపు ఉదయం వీరు తిరిగి తమ విధిలో చేరటానికి బయలుదేరి పోతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన గోరీలపాడు తండా గ్రామవాసులు ఆ ఇద్దరు జవాలను పాఠశాల ఆవరణంలో వాళ్లకు శాలువతో సన్మానం చేసి ధైర్యం చెప్పి చెప్పడం జరిగినది.మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ భరత భూమిని రక్షణ కల్పించడంలో మన గ్రామం నుంచి మీరు వెళ్ళటం మాకు చాలా గర్వకారణంగా ఉన్నదని చెప్పటం జరిగింది. దేశ మును కాపాడటానికి మీ సహశక్తులుగా కృషి చేసే ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరీలపాడు తండా గ్రామపంచాయతీ అభివృద్ధి సహకార సంఘం చైర్మన్ బాణోత్ బాసునాయక్, అధ్యక్షులు తేజావత్ రామకోటి, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు బాబు నాయక్, లచ్చిరెడ్డి నాయక్, శ్రీను నాయక్,రవిరాథోడ్, జీవన్ నాయక్,బాబు, కుమార్,గుట్ట,రవి,ఉద్యోగ సంఘాల నాయకులు తేజావత్ భాస్కర్, మల్ల, వెంకన్న, ఉపేందర్, వెలుగుశ్రీను, విజయ్, ఇందిరా మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.




# వరి ధాన్యం తూకంలో అవకతవకలపై, రైతుల ఆందోళన






**మే, 08 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ మక్కరాజ్ పేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో అవకతవకలు జరగడం తో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు, ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని చెప్తూనే తూకంలో ఇలా మోసం చేయడం ఎంతవరకు సమంజసమని రైతులు అధికారులను ప్రశ్నించారు, కొనుగోలు కేంద్రం వద్ద తూకంలో మోసాలు జరగడంతో చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ కు రైతులు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన తహసిల్దార్ శ్రీకాంత్ కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని తూకం చేసిన ధాన్యాన్ని పరిశీలించారు, తహసిల్దార్ ఐకెపి ఎపిఎం, అధికారుల కోసం సుమారు రెండు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, దీంతో ఐకెపి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, రెవెన్యూ అధికారులు వచ్చినా ఐకెపి సిబ్బంది సమయానికి రాకపోవడంతో రైతులు మరింత ఆగ్రహానికి గురయ్యారు,ఇప్పటికే 13 లారీల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుంచి తరలించినట్టు నిర్వాహకులు సూచించారు, రైస్ మిల్లులో ధాన్యం తక్కువ వస్తుందని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు రైస్మిల్ యజమానులు సూచించినట్టు నిర్వాహకులు తెలిపారు, క్వింటాల్కు 5 కిలోల ధాన్యం ఎక్కువగా పోయిందని దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, దళారులను నమ్మి మోసపోవద్దు చెప్తూనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులకు ఇలా మోసాలు చేయడం ఏమిటని, నిర్వాహకరాలు అనిత పై ఆగ్రహం వ్యక్తం చేశారు, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు, తహసిల్దార్ శ్రీకాంత్ ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలతో పాటు నిర్వాహకులతో మాట్లాడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నిర్వాహన తొలగించి ధాన్యం తూకం చేసేందుకు నూతన కాంటలను ఏర్పాటు చేయిస్తానని, రైతులకు న్యాయం చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వెళ్లకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ లోకి బాలయోగి.

- మరి కొంతమంది భద్రాచలం వాసులు కూడా.
- కేటీఆర్ సమక్షంలో చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 09,**భద్రాచలం పట్టణానికి చెందిన విద్యావేత్త,

సీనియర్ జర్నలిస్ట్ తోటమల్ల బాలయోగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు భద్రాచలానికి చెందిన కుంచాల సదానందం, వ్యాపారవేత్త బచ్చు శ్రీనివాస్, శ్రీరంగం భార్గవ్, కొనకల్ల వేణుగోపాల్, న్యాయవాదులు రామాంస, మల్ల సత్యనారాయణలతో పాటు మొత్తం 20 మంది సత్తుపల్లి నియోజకవర్గం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో వీరు పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...మేధావి వర్గం పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పురోగతికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు. భద్రాచలంలో ఉప ఎన్నికలు రావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ,బి.ఆర్.ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి అభినందించిన: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు మే/9 (సి కే న్యూస్)**ఉన్నతమైన చదువులతోనే విద్యార్థులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించి పదవ తరగతి పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులను పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆయన శాలువాలతో సన్మానించారు. పెబ్బేరు మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాలకు చెందిన అనూష, పెబ్బేరు మోడల్ స్కూల్ చెందిన ఝాన్సీ రాణి, కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచందర్, రంగాపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ కే. రజియా బేగం, సూగురు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావణి, పెబ్బేరు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన ఐశ్వర్య, పెబ్బేరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్య, అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన హసీమ బేగం, యాపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన శివాని, పెబ్బేరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్వప్న, గుమ్మడం ఉన్నత పాఠశాలకు చెందిన నరేష్, వై శాఖాపురం ఉన్నత పాఠశాలకు చెందిన మేనక, ను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన భవిష్యత్తు మార్గాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం చొప్పకట్లపాలెం, నారాయణపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు.



**సికె న్యూస్ ప్రతినిధిజ్ ఖమ్మం/బోనకల్, మే-9:**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు అన్నారు. మంగళవారం ఆర్డీవో, తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లతో కలిసి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం, నారాయణపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా చొప్పకట్లపాలెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 79 , నారాయణపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 99 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి ....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలి
- రైతులకు ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి
- మార్కెట్ డిమాండ్ అనుగుణంగా పంట సాగు చేస్తేనే రైతులకు మేలు
- పెనుబల్లి మండలం లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/పెనుబల్లి మే-09:**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని, ధాన్యంలో తాలు లేకుండా, తేమ శాతం రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండాలపాడు గ్రామంలో గులాబీ గ్రామ సమైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగారు. ఎచ్ఎంటి 1630 రకం వడ్లు తీసుకువచ్చామని చెప్పుతూ రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణం చూస్తే ఎప్పుడు ఆకాల వర్షం వస్తే చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరారు. ఇప్పటివరకు ఎంత శాతం ధాన్యం వచ్చిందో, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఒక్కో లారీలో ఎన్ని ధాన్య బస్తాలు ఉన్నాయి అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలని, ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో నిల్వల పరిస్థితిని ప్రతిదినం సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా భద్రంగా నిల్వ ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలన్నారు.

వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలో ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ పంటలో ఎటువంటి లేబర్ ఖర్చు ఉండదని, వాతావరణ సమస్యలు ఉండవని, ఎకరానికి లక్ష కంటే అధికంగా ఆదాయం వస్తుందని, దీనిపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహిస్తామని రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు.

మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి, రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు.

ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పెనుబల్లి తహసీల్దారు గంటా ప్రతాప్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వైద్యానికి అత్యంత ప్రాధాన్యత
- తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం
- కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -09:**రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఎక్స్ రే, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. డాక్టర్లు, వైద్య కేంద్రం అభివృద్ధి కోసం అవసరమైన వనరులు, కావాలసిన సిబ్బంది భర్తీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ మౌళిక సదుపాయాల పెంపుదలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు.

సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు రమేశ్, నవ్యకాంత్, కల్లూరు మండల తహసీల్దార్ పి. సాంబశివుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన ఎంపీ కాంటెస్ట్ స్వతంత్ర అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్

-200 మంది అనుచరులతో 50 కారులతో భారీ ర్యాలీ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం మే 09:** ఖమ్మం జిల్లా తల్లాడలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటించారు. మిట్టపల్లి లో జరిగిన బహిరంగ సభ వేదికపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ముస్లిం మైనార్టీ నేత షేక్ మహ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకొని బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. అంతకుముందు మహమ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో 50 కార్లతో ఖమ్మం నుండి తల్లాడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీలో మహ్మద్ రసూల్ కు సముచితమైన స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ రసూల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని విజన్ గల నాయకుడు కేసీఆర్ మాత్రమే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అది కేసిఆర్ కేటీఆర్ వల్లనే సాధ్యమని అందుకే బిఆర్ ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తు చేయాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -09 :**మే 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఆసక్తి గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందాలని, మే 17 లోపు తమ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల్లో మాత్రమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ గణితశాస్త్రం ఒక అంశంగా 60 శాతం కనీస మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) , డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 50 పని దినములు శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు 10 వేలు, బీసీ అభ్యర్థులు 5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2 వేల 500 శిక్షణ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 8374879945, 9705439983, 9676964860 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే జీడీపీలో 2శాతం ఖర్చు తగ్గుతుంది

- ఆది నుండి బీజేపీది వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదమే
- కాంగ్రెస్ ఉగ్రవాదులకు వంతపాడుతుంది..
- దేశ ప్రజలు లెఫ్ట్ పార్టీలకు మంగళం పాడాయి
- రైట్‌వేలో నడుస్తున్నది ఒక బిజేపి మాత్రమే
- అహింసో ధర్మా అనే సిద్ధాంతం భారత్‌ది
- కానీ ఎదుటివారు హింసకు ప్రేరేపిస్తే యుద్ధం తథ్యం
- మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు
- ఖమ్మంలో ఒకదేశం ఒక ఎన్నికపై అవగాహన సదస్సు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశ జీడీపీలో 2శాతం మేర ఖర్చు తగ్గుతుందని, తద్వారా దేశ ప్రజల సంక్షేమానికి, ఆకలి తీర్చడానికి అవకాశం దక్కుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని హెూటల్ కోణార్క్‌లో వన్ నేషన్%-%వన్ ఎలక్షన్ అనే అంశంపై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రఘునందన్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ మీద ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఒకేసారి ఎన్నికలు జరిగే ప్రభుత్వం కూలిపోతే ఎలా అని కొందరు.. గెలిచిన వారు చనిపోతే ఎలా అని మరికొందరు ప్రశ్నిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు తప్ప అందులో వాస్తవం ఎంత అనేది ప్రజలు గుర్తించాలని కోరారు. నియంతృత్వ శైలితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అహింసను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుతుందని, లెఫ్ట్ పార్టీలకు దేశ ప్రజలు ఇప్పటికే మంగళం పాడారని, తెలంగాణ వ్యాప్తంగా ఒక సీటుకి పరిమితం చేసి కమ్యూనిస్టులను లెఫ్ట్ చేశారని ఎద్దేవా చేశారు. ఇక రైట్‌వేలో ముందుకు పోతున్నది ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి జెండా రెపరెపలాడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌తో పాటు భారత ప్రభుత్వానికి మద్ధతు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మదర్సాల్లో తలదాచుకున్న పాక్ మద్ధతుదారులను, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా తెలంగాణలో నివసిస్తున్న వారిని రాష్ట్ర పొలిమేరలు దాటించినప్పుడు మాత్రమే దేశానికి మద్ధతు ఇచ్చినవారవుతారని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాదం పెల్లుబుకుతోందని, అహింసో పరమో ధర్మ అనే నినాదాన్ని ఒంటపట్టించుకున్న దేశ ప్రభుత్వం పొరుగు దేశాలు హింసకు ప్రేరేపిస్తే చూస్తూ ఊర్కోబోవని, మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనమన్నారు. పహల్గాంలో పురుషుల బట్టలు తొలగించి నిర్ధారించుకొని మరీ మారణ హెూమాన్ని సృష్టించిన ఉగ్రవాదులు, మహిళల సిందూరాన్ని తుడిచామని సంతోషించారని, దానికి ప్రతీకారంగా ఇద్దరు మహిళా అధికారుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై తిరుగుబావుట ఎగురవేసి దేశ సత్తా చాటిన ఆర్మీకి అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు దేవకి వాసుదేవరావు, సన్నే ఉదయ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, పుల్లారావు యాదవ్, తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు, నున్న రవికుమార్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందా సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 5 నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు సరఫరా
- యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/సత్తుపల్లి, మే 09:** సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.

సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు.



వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు.

సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు.

సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



- ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**సికే న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.

వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో శుక్రవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.... మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు.

విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్సుడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు.

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.... ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు.

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు**

**టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**

**సికే న్యూస్ ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

**ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్‌లు**

**-%-% సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్‌లు**

**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, మే 9 :** జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్‌లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్‌లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.

జర్నలిజంపై ముప్పేటదాడి..

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్‌లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్‌రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్ట్‌లను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్ట్‌లపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు,




కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పిల్లల్లో కిడ్నీ రాళ్లు.. కారణాలేంటి? ఎందుకొస్తాయి? వస్తే ఏం చేయాలి?

పెద్దల్లోనే ఎక్కువనుకునే కిడ్నీ రాళ్ల సమస్య ఇటీవల పిల్లల్లోనూ పెరిగిపోతోంది. పుట్టుకతో వచ్చే లోపాలు, జన్యుపరమైన అంశాలకు తోడు మారిపోతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు,, అపరిశుభ్రత, విటమిన్ల లోపం వంటివెన్నో దీనికి ఆజ్యం పోస్తున్నాయి. పెద్దవారికైనా, పిల్లలకైనా కిడ్నీ రాళ్ల బాధ ఒకటే గానీ చిన్నారుల్లో దీన్ని గుర్తించటం కాస్త కష్టం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తోందో, ఎటు నుంచి ఎటు వెళ్తోందో పిల్లలు సరిగా చెప్పలేరు. ఈ నేపథ్యంలో పిల్లల్లో కిడ్నీ రాళ్లు , వాటితో కలిగే నష్టాలు, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.

## ఎక్కడివీ రాళ్లు?

కిడ్నీలో రాళ్లు ఎక్కడో బయటి నుంచి వచ్చి చేరేవి కావు. లోపల తయారయ్యేవే. నీటిలో బాగా ఉప్పు వేసి మరిగించారనుకోండి. కొంతసేపటికి నీరంతా ఇగిరిపోయి.. గిన్నెలో ఉప్పు రాళ్లు ఏర్పడతాయి కదా. కిడ్నీ రాళ్లూ ఇలాగే తయారవుతాయని అనుకోవచ్చు. వీటికి మూలం- మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరిక్ ఆమ్లం వంటి లవణాలు, ఖనిజాలు, రసాయనాల స్థాయులు పెరగటం. దీంతో మూత్రం చిక్కబడుతుంది. క్రమంగా దానిలోని లవణాలు, రసాయనాలన్నీ చిన్న చిన్న స్ఫటికాలుగా గూడుకట్టుకోవటం ఆరంభిస్తాయి. ఇవి మొదట్లో కిడ్నీలో మూత్రం నిల్వ ఉండే వ్యవస్థలో పోగుపడి.. లోపలి పైపొర మీద అంటుకుంటాయి. దాని మీద మరొక స్ఫటికం.. దానిపై మరోటి.. ఇలా చేరుకుంటూ వచ్చి, చివరికి రాళ్ల మాదిరిగా గట్టిపడిపోతాయి.

## లక్షణాలు

**నొప్పి, మంట:** మూత్రనాళం ఒంపుల్లో రాళ్లు చిక్కుపడితే తీవ్రమైన నొప్పి తలెత్తుతుంది. నొప్పి నడుం దగ్గర పక్కలవైపు మొదలై.. గజ్జల వరకూ పాకుతుంది. మూత్రం పోస్తున్నప్పుడు మంట పుట్టొచ్చు. చిక్కేంటంటే- నొప్పి పుడుతున్నా పిల్లలు ఎక్కడ్నుంచి వస్తుందో సరిగ్గా చెప్పలేకపోవటం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తుందని అడిగితే కడుపు చూపిస్తారు. దీంతో ఒక్కోసారి అపెండిక్స్ వాపుగానూ పొరపడొచ్చు.

మూత్రం సరిగా రాకపోవటం: ముఖ్యంగా మూత్రనాళంలో గానీ మూత్రమార్గంలో గానీ రాయి చిక్కుపడితే మూత్రం పోయటానికి ఇబ్బంది పడతారు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం కనపడొచ్చు.

**వాంతి, వికారం:** సమస్య తీవ్రంగా ఉంటే వాంతి, వికారం వేధిస్తుంటాయి.

పిల్లలు తరచుగా మూత్రం పోస్తుంటారు. కొంతమంది మగపిల్లలు అదేపనిగా అంగాన్ని పట్టుకొని లాగుతుంటారు.

**జ్వరం:** మూత్రం నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్ తీవ్రమైతే జ్వరం, చలి, బలహీనత ముంచుకురావొచ్చు. మూత్రం చెడువాసన కొట్టొచ్చు.

## దుష్పరిణామాలతో జాగ్రత్త!

కిడ్నీ రాళ్లు ఇతరత్రా దుష్ప్రభావాలకూ దారితీస్తాయి.

మూత్రనాళంలో అడ్డంకి మూలంగా మూత్రం వెనక్కి వెళ్లిపోయి కిడ్నీ వాపు (హైడ్రోనెఫ్రోసిస్) తలెత్తొచ్చు. చివరికిది కిడ్నీ దెబ్బతినటానికీ దారితీయొచ్చు.

మూత్రాశయంలో మూత్రం ఎక్కువసేపు నిల్వ ఉంటే దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్ (సిస్టైసిస్) రావొచ్చు.

మూత్రనాళం సంకోచించటం వల్ల ఇతర అవయవాలకు దారులు (ఫిస్ట్యులా) ఏర్పడొచ్చు.

మూత్రాశయం ఉబ్బిపోయి తరచూ మూత్రం రావొచ్చు.

## ప్రధానంగా నాలుగు రకాలు

కిడ్నీ రాళ్లలో ప్రధానంగా నాలుగు రకాలు కనబడుతుంటాయి.

క్యాల్షియం రాళ్లు: మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరియా మోతాదులు అధికంగా.. సిట్రేట్ చాలా తక్కువగా ఉండడం వల్ల ఇవి ఏర్పడతాయి.

స్ట్రువైట్ రాళ్లు: వీటికి మూలం దీర్ఘకాల మూత్ర ఇన్‌ఫెక్షన్లు. ఇన్‌ఫెక్షన్ కారక బ్యాక్టీరియా మూత్రంలో రసాయనాల స్థాయులను అస్తవ్యస్తం చేయటం వల్ల ఇవి పుట్టుకొస్తాయి.

యూరిక్ ఆమ్లం రాళ్లు: మూత్రంలో ఆమ్ల గుణం పెరిగినప్పుడు యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడతాయి.

**సిస్టిన్ రాళ్లు:** జన్యుపరంగా కొందరికి రక్తంలోని సిస్టిన్ రసాయనం సరిగా బయటకు వెళ్లిపోదు. ఫలితంగా దీని మోతాదులు పెరిగి రాళ్లుగా మారుతుంటాయి.

## కారణాలు ఎన్నెన్నో..

పుట్టుకతో వచ్చే మూత్రకోశ లోపాల దగ్గర్నుంచి విటమిన్ల లోపం, ఆహార అలవాట్ల వరకూ ఎన్నెన్నో కారణాలు కిడ్నీరాళ్లకు దారితీయొచ్చు.

**జన్యుపరంగా:** కొందరికి జన్యుపరంగా మూత్రంలో సిస్టిన్ ఎక్కువగా పోవటం రాళ్లకు దారితీయొచ్చు.

**మూత్రం ఆపుకోవటం:** టీవీ చూస్తూనో, ఆటల్లో మునిగిపోయో కొందరు చాలాసేపు మూత్రం ఆపుకొంటూ ఉంటారు. ఇలా మూత్రం నిల్వ ఉంటే ఇన్‌ఫెక్షన్లు రావొచ్చు. లవణాలు పెద్దమొత్తంలో పేరుకుపోవచ్చు. ఇవి రెండూ రాళ్లకు దారితీసేవే.

**నీటిశాతం తగ్గటం:** పిల్లలు ఏదో వ్యాపకంలో మునిగిపోయి నీళ్లు తాగటం మరచిపోతుంటారు. కొందరికి చిన్నపేగుల్లో ఇన్‌ఫెక్షన్ల మూలంగానూ ద్రవాలు సరిగా గ్రహించక ఒంట్లో నీటిశాతం తగ్గొచ్చు. దీంతో మూత్రం గాఢంగా, చిక్కగా తయారై.. రాళ్లు ఏర్పడే ప్రమాదముంది.

**ఉప్పు ఎక్కువగా తినటం:** ప్రస్తుతం జంక్‌ఫుడ్ తినటం ఎక్కువైంది. పేద కుటుంబాల్లో పచ్చళ్ల వంటివి తినటమూ ఎక్కువే. వీటిల్లో ఉప్పు (సోడియం) పెద్దమొత్తంలో ఉంటుంది. సోడియంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులు పెరిగిపోయి రాళ్లకు దారితీయొచ్చు.

**యూరిక్ ఆమ్లం పెరగటం:** జంతువుల ప్రోటీన్ మూలంగా యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. మూత్రంలో దీని మోతాదులు పెరిగిపోయి రాళ్లు ఏర్పడొచ్చు. మూత్రంలో ఎక్కువ ఆమ్ల స్వభావం ఉన్నా ఇవి ఏర్పడొచ్చు.

**మూత్రనాళం ఇరుకు:** కొందరికి పుట్టుకతో మూత్రనాళంలో కొన్నిచోట్ల సన్నగా, ఇరుకుగా ఉంటుంది. కొందరికి కిడ్నీ, మూత్ర నాళం కలుసుకునే చోట అడ్డంకి ఉండొచ్చు. దీంతో మూత్రం కిందికి సరిగా వెళ్లక, ఎక్కువసేపు నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్లు.. ఫలితంగా రాళ్లు ఏర్పడొచ్చు.

**ఊబకాయం:** ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులూ ఎక్కువవుతాయి. ఇది రాళ్ల ముప్పు పెరిగేలా చేస్తుంది.

**కొన్ని మందులు:** అసిటిజోలమైడ్, యాంటాసిడ్లు, గ్లూకోకార్టికాయిడ్ల వంటి మందులూ రాళ్లకు దారితీయొచ్చు. మూర్ఛతో బాధపడేవారు ఎక్కువగా మందులు తీసుకోవటమూ కారణం కావొచ్చు.

**వెన్నుపాము లోపాలు:** వెన్నుపాము లోపాలతో పుట్టిన పిల్లల్లో మూత్రాశయం సరిగా పనిచేయకపోవటం మూలంగా మూత్రం ఎక్కువసేపు అక్కడే ఉండిపోయి రాళ్లు ఏర్పడొచ్చు.

**నివసించే ప్రదేశం:** భూగర్భంలో 'కఠిన జలం' ఉన్న ప్రాంతాల్లో నివసించేవారికి కిడ్నీ రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ.

**పేదరికం:** పేద పిల్లలకు కిడ్నీ రాళ్ల ముప్పు ఎక్కువ. దీనికి ప్రధాన కారణం అపరిశుభ్రత, సరైన పోషకాహారం తీసుకోకపోవటం.

**విటమిన్ ఎ లోపం:** విటమిన్ ఎ లోపం మూలంగా మూత్రాశయం లోపలి గోడ పొరలు పొరలుగా ఊడుతుంటుంది. వీటిల్లో ఏదైనా పొర ఎక్కడైనా స్థిరపడితే దాని చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి చివరికి రాయిగా మారుతుంది.





# ఎండలు పెరిగిపోతున్నాయ్.. ఏసీ లేకున్నా ఇంటిని చల్లగా ఉంచుకోండిలా..!

కొన్నేళ్లుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో వేడి బాగా పెరుగుతోంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఉపయోగించాల్సిందే. వాటిని కొనడానికి అయ్యే ఖర్చుతోపాటు వాటి నిర్వహణ, విద్యుత్ ఖర్చు కూడా భరించాల్సిందే. అంతేకాదు పేదలు, మధ్య తరగతి వారు ఏసీలు, మంచి కూలర్లు కొనలేరు. ఏవైనా సాధారణ, తక్కువ ధరలో దొరికే అన్ బ్రాండెడ్ కూలర్లు మాత్రమే కొంటుంటారు. తద్వారా తగిన చల్లదనం ఉండదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్దగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే.. మన ఇంటిని చల్లగా ఉంచుకోవచ్చు. వాటి వల్ల ఇంట్లో చల్లదనంతోపాటు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటి వినియోగం కూడా తగ్గుతుంది. మరి అవేమిటో తెలుసుకుందామా..?



## పైకప్పుపై కోటింగ్, టైల్స్...

ఒకే అంతస్తు ఉండే వ్యక్తిగత (ఇండివిడ్యుయల్) ఇళ్లు, అపార్ట్ మెంట్లలో అన్నింటికన్నా పై అంతస్తులో ఉండే ఫ్లాట్ల సీలింగ్ పైకి ఎండ నేరుగా పడుతుంది. అందువల్ల పైకప్పు (సీలింగ్) బాగా వేడెక్కి ఆ వేడి ఇంట్లోకి వస్తుంది. ముఖ్యంగా ఇలా పైకప్పు వేడెక్కి ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వినియోగించడం వల్ల ఫ్యాన్ పైకప్పు వేడిని గదిలోకి విడుదల చేసి.. వేడి మరింత పెరుగుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే పైకప్పు పైన నేరుగా ఎండ పడే ప్రాంతంలో కూల్ సిమెంట్ కోటింగ్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయించాలి.

కూల్ సిమెంట్ కోటింగ్ అంటే ఒక రకం క్రిస్టల్స్ కలిపి ఉన్న పొడి, సాధారణ సిమెంటు మిశ్రమం. తెలుపు రంగులో ఉండే ఈ మిశ్రమం సూర్యరశ్మిని ఏమాత్రం సంగ్రహించకుండా పరావర్తనం చెందిస్తుంది. అందువల్ల పైకప్పు వేడెక్కదు. ఇంటి లోపల చల్లగా ఉంటుంది. కూల్ సిమెంట్ మిశ్రమం కాకుండా కేవలం తెలుపు రంగులో ఉండే సాధారణ రిఫ్లెక్టివ్ కోటింగ్ లు కూడా లభిస్తాయి. వాటి వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. తెలుపు రంగుకు ఉండే పరావర్తన గుణం వల్ల పైకప్పు తక్కువగా వేడవుతుంది. ఇంటి లోపలి వైపు సీలింగ్ కు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో కోటింగ్ వేయిస్తే పైకప్పు వేడి ఇంట్లోకి ప్రవేశించకుండా ఉంటుంది.

ఇంట్లో పైకప్పుకు కొంచెం కిందుగా థర్మాకోల్ తో ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా ఇంట్లో చల్లదనం నెలకొంటుంది. ముఖ్యంగా ఆఫీసులు, చిన్న చిన్న కార్యాలయాల్లో ఇవి ఎక్కువ ఉపయుక్తంగా ఉంటాయి.

డాబా పైన నేరుగా వదిలేయకుండా.. మొజాయిక్ టైల్స్ వంటివి వేయిస్తే కూడా పైకప్పు వేడవకుండా ఉంటుంది. దీనివల్ల ఇంట్లో చల్లగా ఉంటుంది.



## తెర చాపలతో ఎంతో ప్రయోజనం

ఇంట్లో కిటికీలు, తలుపుల వద్ద తెర చాపలను, నారతో తయారయ్యే చాపలను అమర్చుకోవడం వల్ల ఇంట్లోకి వేడి గాలి రాకుండా ఉంటుంది. ఈ చాపలు వేడిని అడ్డుకుంటాయి. దాంతో ఇంట్లోకి చల్లటి గాలి వీస్తుంది. ముఖ్యంగా ఇంట్లోకి గాలి వీచే దిక్కుల్లో ఉన్న కిటికీలు, తలుపుల వద్ద తెరచాపలు ఏర్పాటు చేసి, వాటిని తరచూ కొంత నీటితో తడుపుతూ ఉండడం వల్ల ఇంటి లోపలి ఉష్ణోగ్రత ఏకంగా నాలుగైదు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంటుంది. తెరచాపలే కాకుండా కూలర్లలో వినియోగించే తరహా గడ్డి చాపలు, మ్యాట్ లు కూడా లభిస్తాయి. అవి నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచుతాయి. దీంతో ఎక్కువ సేపు చల్లదనం ఉంటుంది. తెర చాపలు, మ్యాట్ ల వంటివి లేకపోతే కాస్త మందమైన బెడ్ షీట్లు, పెద్ద సైజు టవల్స్ వంటివి కూడా నీటితో తడిపి తలుపులు, కిటికీల వద్ద కట్టుకోవచ్చు.

## మొక్కలు పెంచితే ఎన్నో ప్రయోజనాలు

ఇంటి చుట్టూ ప్రదేశం ఉంటే మొక్కలు పెంచడం వల్ల చల్లదనం నెలకొంటుంది. అపార్ట్ మెంట్లు అయితే బాల్కనీలో కుండీలు పెట్టుకుని.. వాటిలో మొక్కలు పెంచొచ్చు. ముఖ్యంగా తీగ మొక్కలు పెంచడం వల్ల అవి ఎక్కువ వైశాల్యం విస్తరించి, చల్లదనాన్ని ఇవ్వగలుగుతాయి. ఇక ఇండివిడ్యువల్ ఇల్లు అయి ఉండి.. ఇంటి చుట్టూగానీ, ముందు, వెనుకగానీ ఖాళీ స్థలం ఉంటే చెట్లు పెంచడం ఎంతో మంచిది. వాటి వల్ల అన్ని కాలాల్లోనూ ప్రయోజనం ఉంటుంది.

ఇంటి పైకప్పుపై చిన్నపాటి తోటను పెంచడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనినే రూఫ్ టాప్ గార్డెన్ అంటారు. డాబాపై వీలైనంత వరకు గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల పైకప్పు వేడెక్కకుండా.. ఇల్లు చల్లగా ఉంటుంది. అంతేగాకుండా మనకు కావాల్సిన కూరగాయలు, పూలు వంటివీ మనమే పండించుకున్నట్లూ ఉంటుంది.

మొక్కలు, చెట్లు ఉన్న ఇళ్లు, పరిసరాల్లో.. చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

## ఈ జాగ్రత్తలు చేపడితే మంచి చల్లదనం

సీలింగ్ వేడెక్కి ఉన్నప్పుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లను వినియోగించకుండా.. టేబుల్/పెడస్టల్ ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటిని చల్లదనం కోసం వినియోగించడం బెటర్. గదిలో నేలను నీటితో కడగడం వల్ల ఆ నీరు మెల్లగా ఆవిరవుతూ గదిలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. రెండు పూటలా ఇలా చేయడం వల్ల చల్లగా ఉంటుంది.

ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు ఆర్పేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయడం మంచిది. లేకుంటే ఆ పరికరాలు నడుస్తున్నంత సేపూ వేడి వెలువడుతూనే ఉంటుంది. దీంతో ఇంట్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. అంతేకాదు ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయడం వల్ల విద్యుత్ బిల్లు కూడా తగ్గుతుంది. ఇంట్లో నేరుగా ఎండ పడని దిశల్లో ఉన్న కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం వల్ల ఇంట్లోకి గాలి ప్రవాహం పెరుగుతుంది. దానివల్ల కూడా చల్లదనం కలుగుతుంది. ఇదే సమయంలో ఎండ పడే దిశల్లో ఉన్న కిటికీలను మూసివేయడం, వీలైతే ఆ కిటికీలకు బయటివైపు నుంచి కర్టెన్లు వంటివి ఏవైనా అడ్డుగా పెట్టడం మంచిది. సాయంత్రం కాగానే కిటికీలను తెరిచి ఉంచాలి. అందువల్ల ఇంట్లోని వేడి బయటికి వెళ్లిపోయి.. చల్లగాలి లోపలికి వస్తుంది. వేసవి సమయంలో ఇంటి పైకప్పుపై, బయటి గోడలకు తెలుపు రంగు వేయించడం వల్ల ఇంట్లో చల్లదనం ఉంటుంది. ఇక ఇంట్లో ఎక్కువ వేడిని ఉత్పత్తి అయ్యేది వంట గదిలోనే. వంట గదిలోని వేడి బయటికి వెళ్లిపోయేలా వంట గదికి వెంటిలేటర్ ఉండేలా చూసుకోవాలి. ఈ వెంటిలేటర్లకు ఎగ్జాస్టింగ్ ఫ్యాన్లు అమర్చుకోవాలి. లేకుంటే వంట గదిలోని వేడి ఇంట్లో నిండిపోతుంది.

## మంచు గడ్డలు, నీటితో మ్యాజిక్..

ఏసీ లేకున్నా.. ఇంట్లోని ఏదైనా గదిలో బాగా చల్లదనం కావాలనుకుంటే మంచు గడ్డలు, చల్లని నీటితో సులువుగా వేడిని తగ్గించుకోవచ్చు. ఫ్రిజ్ లోంచి తీసిన ఐస్ క్యూబ్ లను గానీ, చల్లటి నీటినిగానీ ఏదైనా వెడల్పాటి పాత్రలో పెట్టి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా అమర్చాలి. కొద్దిసేపటిలోనే గదిలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోవడం గమనించవచ్చు. అయితే ఆ గదిలోకి బయటి నుంచి వేడి గాలి రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. అప్పుడు చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

మంచు లేకపోయినా సరే కేవలం సాధారణ నీటిని వెడల్పాటి పాత్రలో పోసి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా పెట్టినా కూడా ఆ గదిలో రెండు మూడు డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు.

## శరీరాన్నీ చల్లగా ఉంచుకోండి

మనం ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మన శరీరం వేడిగా ఉంటే ప్రయోజనం ఉండదు. అటు ఇంటిని చల్లగా ఉంచుకునే పని చేస్తూనే.. శరీరాన్ని చల్లబరిచేందుకు చల్లటి నీళ్లు, నిమ్మరసం, జ్యూస్ ల వంటివి తాగడం బెటర్. దీంతోపాటు రుమాలు వంటి దానికి చల్లటి నీటిలో తడిపి.. శరీరంలో రక్త ప్రసరణ చాలా ఎక్కువగా ఉండే మణికట్టు, మెడ వంటి ప్రాంతాల్లో పెట్టుకోవడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మేలు. అంతేగాకుండా వస్త్రాలు కొంచెం వదులుగా కూడా ఉండేలా చూసుకోవాలి. కాటన్ వస్త్రాల వల్ల గాలి బాగా ఆడి, చెమట ఆరిపోతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది. ఎండాకాలంలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. ఇది ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. తగినంత నీరు శరీరానికి అందితే.. చెమట కూడా ఎక్కువగా పట్టి శరీరం చల్లగా ఉంటుంది.

రాత్రి పడుకునేందుకు కూడా బెడ్ పై కాటన్ దుప్పట్లను, తలగడలకు కాటన్ తొడుగులకు వేయడం వల్ల చల్లటి అనుభూతి ఉంటుంది.

బాగా వేడిగా అనిపించినప్పుడుగానీ, రాత్రి నిద్రపోయే ముందుగానీ తల స్నానం చేయడం బెటర్. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గిపోయి.. ఒకటి రెండు గంటల వరకు హాయిగా ఉంటుంది. నిద్రపోయే ముందు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడడంతోపాటు నిద్ర కూడా బాగా పడుతుంది.

## త్వరలో అందుబాటులోకి కొత్త తరహా పాలిమర్

ఎండల నుంచి రక్షణ కల్పించి ఇంట్లో చల్లదనాన్ని కలిగించేలా ఇటీవలే శాస్త్రవేత్తలు కొత్త తరహా పాలిమర్ ను అభివృద్ధి చేశారు. అది సూర్యరశ్మిని చాలా వరకు పరావర్తనం చెందించే ఈ పాలిమర్ ధర కూడా తక్కువే ఉంటుందని చెబుతున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు సహా అన్ని చోట్లా ఈ పాలిమర్ పొరను వినియోగించుకోవచ్చు.



మన్నారా చోప్రా యొక్క అద్భుతమైన లుక్‌లో మెరుస్తోంది

# ఈ మూవీలో ఎన్టీఆర్ ఫైట్స్ ఆ లెవల్లో?



మాస్‌ని పదే పదే థియేటర్లకు రప్పించేందుకు ఐటమ్ పాట ఎంత ముఖ్యమో, యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా యాక్షన్ పార్ట్ అత్యంత కీలకం. కానీ రొటీన్ ఫైట్స్ తో అన్నిసార్లు మెప్పించడం కుదరదు. ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనాన్ని చూపించాలి. అలా చూపించడంలో సక్సెసయ్యారు గనుకే ధూమ్, క్రిష్ ఫ్రాంచైజీలు అంత పెద్ద సక్సెసయ్యాయి. యాక్షన్ అడ్వెంచర్లకు ఎప్పుడూ ఆదరణ దక్కుతుందనడానికి ఇటీవలి బ్లాక్ బస్టర్లు పఠాన్, జవాన్ కూడా ఉదాహరణ.ఇప్పుడు 'వార్ 2'లో హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ పోరాట సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో! చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ మూవీపై దక్షిణాదిన ఆరాలు మొదలయ్యాయి. ఈ సినిమా ఈ ఏడాది దక్షిణాదిన మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటిగా పాపులరవ్వడాని కి ఫ్రాంచైజీలోకి ఎన్టీఆర్ ప్రవేశం ఒక కారణం. అందుకే తారక్ ని తెరపై ఎలా చూపించబో తున్నారో చూడాలని అభిమానులు చాలా ఆసక్తిగా వేచి చూస్తున్నారు.తాజా సమాచారం మేరకు ఎన్టీఆర్ యాక్షన్ సీన్స్ నెవ్వర్ బిఫోర్ గా ఉంటాయని, నెక్స్ట్ లెవల్ టేకింగ్ తో రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. బాలీవుడ్ స్టైల్ యాక్షన్ మేకింగ్ కి తారక్ పర్ఫెక్ట్ ఫిట్ అయ్యాడట. మునుపెన్నడూ చూడనంత కొత్తగా తారక్ ని చూస్తారు! అని చెబుతున్నారు. ఎన్టీఆర్ గత సినిమాల్లో యాక్షన్ వేరు.. ఈ సినిమాలో యాక్షన్ వేరు! అని లీక్ అందింది. తారక్ తన కెరీర్ లో అత్యంత స్టైలిష్ గా కనిపించబోతున్న మూవీ కూడా ఇదేనని చెబుతున్నారు.



శ్రీవల్లి లుక్‌లో మెరుస్తోంది

## కోలీవుడ్‌లో జాన్వీ కపూర్.. తప్పుడు నిర్ణయం



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో తెరంగేట్రం చేసి చాలా కాలం అయింది. కానీ ఇప్పటి వరకు ఈ అమ్మడికి అక్కడ సూపర్ హిట్ దక్కలేదు. టాలీవుడ్‌లో ఈమె చేసిన మొదటి సినిమా దేవరతోనే సూపర్ హిట్ దక్కించుకుంది. శ్రీదేవికి ఉన్న క్రేజ్ నేపథయంలో టాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి మంచి ఆఫర్లు దక్కుతున్నాయి. దేవర సినిమా విడుదలకు ముందే రామ్ చరణ్‌కి జోడీగా బుచ్చిబాబు దర్శకత్వంలో నటించే అవకాశం దక్కించుకున్న విషయం తెల్సిందే. పెద్ది సినిమాలో ఈమె పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. పెద్ది విజయంపై జాన్వీ కపూర్ చాలా నమ్మకంగా ఉంది. మరో వైపు ఈమె కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. బాలీవుడ్‌లో ఈమె చేస్తున్న సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. కానీ వాటిల్లో ఎక్కువ శాతం బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తున్నాయి. కొన్ని సినిమాలు డిజాస్టర్‌గా నిలుస్తున్నాయి. ప్రస్తుతం పరమ్ సుందరి సినిమాలో సిద్దార్థ్ మల్హోత్రకి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న పెద్ది సినిమాతో పాటు ఆ హిందీ సినిమాపై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని ఉంది. తప్పకుండా ఈ రెండు సినిమాలతో విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్న జాన్వీ కపూర్‌కి కోలీవుడ్ నుంచి గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. కానీ సున్నితంగా వాటికి నో చెబుతూ వచ్చింది. ఇప్పుడు జాన్వీ కపూర్ కోలీవుడ్ ప్రాజెక్ట్‌కి ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. కోలీవుడ్ విలక్షణ దర్శకుడిగా పేరు దక్కించుకున్న పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ నటించేందుకు ఓకే చెప్పిందట. ఆయన సినిమాలు చాలా విభిన్నంగా ఉంటాయి. రా కంటెంట్‌తో రూపొందే ఆ సినిమాలు విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాయి. ఇప్పుడు జాన్వీ కపూర్ తో పా రంజిత్ ఒక భారీ వెబ్ సిరీస్‌ను రూపొందించేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నాడు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక వెనుకబడిన తెగకు చెందిన అమ్మాయి కథతో వెబ్ సిరీస్‌ను రూపొందించేందుకు గాను పా రంజిత్ స్క్రిప్ట్ రెడీ చేశాడు. ఆ వెబ్ సిరీస్‌లో మెయిన్ లీడ్ పాత్రకు గాను జాన్వీ కపూర్‌ను ఎంపిక చేశారని సమాచారం అందుతోంది. వీరిద్దరి మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. జాన్వీ కపూర్ కి ప్రస్తుతం ఉన్న బజ్ నేపథ్యంలో కోలీవుడ్‌లో స్టార్ హీరో సినిమాలో నటించే అవకాశం దక్కించుకునే అవకాశం ఉంది. గతంలో చాలా కమర్షియల్ పాత్రలు వచ్చాయి. కానీ ఈమె మాత్రం పా రంజిత్ వెబ్ సిరీస్ ద్వారా కోలీవుడ్‌కి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకోవడం విడ్డూరంగా ఉంది. ఈ నిర్ణయాన్ని కొందరు తప్పుడు నిర్ణయం అంటున్నారు. కొందరు మాత్రం నటిగా నిరూపించుకుంటే తప్పకుండా ముందు ముందు మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కోలీవుడ్ లో ముందు ముందు ఈమె చేసే ప్రాజెక్ట్‌లు ఎలా ఉంటాయి అనేది ఈ వెబ్ సిరీస్ ఫలితాన్ని బట్టి ఉంటుంది. ఈ వెబ్ సిరీస్‌కి జాన్వీ కపూర్ ఏ కారణంతో ఓకే చెప్పింది అనేది తెలియాల్సి ఉంది.